షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-

# నెల రోజుల్లో హెల్త్ కార్డులు



- కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటే మొత్తం సాగునీటి పారుదల శాఖే ఉండదు
- సాగునీటి పారుదల శాఖలో పని అంటే ఉద్యోగం కాదు.. ఓ భావోద్వేగం
- ఇంజినీర్లు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలి. ప్రజల సమస్యలు తెలుసుకోవాలి
- 4 కోట్ల మంది ప్రజల హెల్త్ ప్రొఫైల్స్ డిజిటలైజ్ చేయాల్సి ఉంది: రేవంత్ రెడ్డి
- తక్కువ వైద్యంతో అందరికీ వైద్యం అందించాల్సిన బాధ్యత ఉందన్న రేవంత్
- 30 రోజుల్లో హెల్త్ కార్డులు తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడి
- గత చికిత్సల వివరాలను హెల్త్ కార్డుల్లో పొందుపరుస్తామన్న సీఎం

హైదరాబాద్:

బీఆర్ఎస్ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా.. అది కళ్ల ముందే కూలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జలసౌధలో ఏఈఈలకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం, దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి గురువారం పాల్గొన్నారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటే మొత్తం సాగునీటి పారుదల శాఖే ఉండదని పేర్కొన్నారు. "తెలంగాణ ప్రజల భావోద్వేగం వ్యవసాయం, నీరు. సాగునీటి పారుదల శాఖలో పని అంటే ఉద్యోగం కాదు.. ఓ భావోద్వేగం. ఇంజినీర్లు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలి. ప్రజల సమస్యలు తెలుసుకోవాలి" అని రేవంత్ సూచించారు. ప్రజలందరికీ నెల రోజుల్లోనే హెల్త్ కార్డులు అందజేస్తామని రేవంత్ వెల్లడించారు. "ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయబోతున్నాం. ప్రజల మెడికల్ హిస్టరీ వైద్యులకు అందుబాటులో ఉండేలా చూస్తాం. క్యాన్సర్‌తో - మిగతా3లో



## హైడ్రాకు భారీ డిమాండ్

- హైడ్రా వంటి వ్యవస్థ కావాలని ఆ ప్రాంతాల నుంచి డిమాండ్ వస్తోంది: మంత్రి సీతక్క
- మహబూబ్ నగర్, వరంగల్, ఖమ్మం నుంచి డిమాండ్ వస్తున్నట్లు వెల్లడి
- పేదలను ముందు పెట్టి ఆక్రమణలను కాపాడుకోవాలని కబ్జాదారుల ప్రయత్నమని విమర్శ
- అటవీ చట్టాలతో మౌలిక సౌకర్యాల నిర్మాణాలకు ఆటంకం ఏర్పడుతోందన్న మంత్రి




## కర్ణాటకలో సీబీఐకినో ఎంట్రీ

- సీఎం సిద్ద రామయ్య ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్రంలో సీబీఐకి బహిరంగ సమ్మతిని రద్దు చేసిన ప్రభుత్వం
- ముడా కుంభకోణం కేసు నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల సరసన చేరిన కర్ణాటక
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక అనుమతి తీసుకుంటేనే సీబీఐ దర్యాప్తునకు అవకాశం
- సీబీఐ పక్షపాతంతో వ్యవహరిస్తున్నందునే ఈ నిర్ణయం తీసుకున్నామన్న కాంగ్రెస్

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు!

- ఇక ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసే అవకాశం
- దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు
- ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు అనుసంధానం చేయనున్న సర్కార్
- రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్ల వేలం
- పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచన



హైదరాబాద్

దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం - మిగతా3లో




## అనుమతులు ఉన్న భవనాలను కూల్చడం ఏంటీ?

- సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు లేఖ
- ప్రజలకు ఉపయోగపడే కట్టడాలు నిర్మించాల్సిందిపోయి..
- ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోంది
- కేబినెట్ సమావేశంలో హైడ్రాకు మరిన్ని అధికారాలు కట్టబెట్టడం అన్యాయం
- ప్రభుత్వాలేవైనా నిర్మాణాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలనుకుంటాయి




## పట్టాలపైకి కొత్త డబుల్ డెక్కర్ రైళ్లు!

- భారతీయ రైల్వే కీలక నిర్ణయం..
- తాజాగా డబుల్ డెక్కర్ రైళ్లలోనే భారీగా మార్పులు
- త్వరలోనే ఈ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు
- ప్రస్తుతం డబుల్ డెక్కర్ రైళ్లలో కేవలం ప్రయాణికులు మాత్రమే వెళ్లేందుకు అవకాశం



## ఘోర విషాదం

- పుణ్యస్నానాలు ఆచరిస్తూ.. పుణ్యలోకాలకు
- 37 మంది పిల్లలు, ఏడుగురు మహిళలతో సహా..
- నీట మునిగి 46 మంది మృతి
- నదులు, చెరువుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తూ పిల్లలు, మహిళలు గల్లంతు
- ఇప్పటి వరకు 43 మంది మృతదేహాలను వెలికితీత

# ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం




- ఫార్మా సిటీని రద్దు చేసి ఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేస్తాం
- బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంది ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు
- చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు
- వేల కోట్లు నొక్కేయాలనే ఆలోచనలో ప్రభుత్వం..
- ఇది పక్కా రియల్ ఎస్టేట్ స్కాం..
- దీన్ని న్యాయమూర్తులు గమనించాలని కోరుతున్నాను
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

రాజన్న సిరిసిల్ల

హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అని కేటీఆర్ ఆరోపించారు. రాజన్న సిరిసిల్లలోని బీఆర్ ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. ఫార్మా సిటీని రద్దు చేసి ఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేస్తాం. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఫార్మా సిటీ రద్దు అని సీఎం - మిగతా3లో



## ఆగని బుల్డోజర్ సెగలు

- డిప్యుటేషన్‌పై వివిధ విభాగాల్లోని సిబ్బందిని హైడ్రాకు అటాక్ చేస్తూ ఉత్తర్వులు
- తిరుగులేని బాణంలా దూసుకెళ్తోన్న హైడ్రా..
- చెరువులు, నాలాలపై కబ్జాల కబ్జాల తొలగింపుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాకు ఫుల్ పవర్స్

హైదరాబాద్

అక్రమార్కులను హడలెత్తిస్తోన్న హైడ్రా, ఇప్పుడు సూపర్ పవర్. ఇప్పటికే తెలంగాణ కేబినెట్ హైడ్రాకు చట్టబద్దత కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.. మిషన్ మూసీ ప్రక్షాళనలో హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా హైడ్రాలో కొత్తగా 169 సిబ్బందిని కేటాయించారు. డిప్యుటేషన్‌పై వివిధ విభాగాల్లోని సిబ్బందిని హైడ్రాకు అటాక్ చేస్తూ ఉత్తర్వులు జారీ - మిగతా3లో

## మండల కాంగ్రెస్ పార్టీ

# బిసి సెల్ అధ్యక్షునిగా వర్ద సురేష్ నియామకం





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 26:** కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షునిగా మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన వర్ద సురేష్ ని గురువారం రోజున ఎన్నుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీసీ సెల్ అధ్యక్షునిగా నియమించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు కృష్ణా రావు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాల జలపతి రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఏలేటి జలపతి రెడ్డి మొగిలిపేట కాంగ్రెస్ నాయకులు గోల్కొండ రమేష్ మాసుల చిన్నయ్య మాసుల బుచ్చిరెడ్డి గజ్జి గంగారెడ్డి కొండ్లె రాజారెడ్డి కోటగిరి ఆనంద్ ఎడ్ల సురేష్ సరికెల మహిపాల్ నల్ల రాజన్న మండల నాయకులు పాల్గొన్నారు

## చైర్మన్ యశ్వంత్ రెడ్డి పై

# కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడి

ప్రశాంతమైన టేక్మాల్ లో ఫ్యాక్షన్ రాజకీయాలు ఒక్కసారిగా బగ్గు మన్నాయి

గుండా రాజకీయాలు చేస్తూ భౌతిక దాడులకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్ సత్యనారాయణ

ఇదంతా పాలకవర్గం సమావేశంలో జరిగిన వైనం

పదవి కాంక్షతో రక్తదాహాన్ని తీర్చుకుంటున్న కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్ సత్యనారాయణ

**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి సెప్టెంబరు 26:** ఆందోల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ గుండాల అరాచకం టేక్మాల్ మండల పిఎ సిఎస్ సమావేశం జరుగుతుండగా సమావేశం మందిరంలోకి చొరబడి చైర్మన్ యశ్వంత్ రెడ్డి పై దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకుడు. పిఎ సిఎస్ డైరెక్టర్ కానప్పటికీ సమావేశంలో కి వచ్చి ఉద్దేశపూర్వకంగానే దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకుడు. కొన్ని రోజుల క్రితం అవిశ్వాసం పెట్టి దాంట్లో వీగిపోయి అవినీతి ఆరోపణలు చేసి విచారణ జరిపించి దాంట్లో ఏమి తేలక పోవడంతో ... ఎటు పాలుపోక భౌతిక దాడులకు దిగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇటీవల టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పై అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు సరైన ఫోరం లేకపోవడంతో అవిశ్వాసం విరిగిపోయింది దీంతో అవమానంగా భావించిన సదరు కాంగ్రెస్ డైరెక్టర్లు అవినీతి ఆరోపణలు చేస్తూ జిల్లా సహకార సంఘం అధికారికి ఫిర్యాదు చేశారు దీంతో జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు ఆర్డిఓ కు ఆదేశాలు జారీ చేశారు దీంతో ఆర్డిఓ విచారణ చేపట్టి నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు అనంతరం కలెక్టర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు టేక్మాల్ సొసైటీ సీఈవో వేణుగోపాల్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా సొసైటీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు టేక్మాల్ సొసైటీ సీఈవో బాధ్యతలను స్థానిక కంప్యూటర్ ఆపరేటర్ కు అప్పగించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు జిల్లా సొసైటీ అధికారి ఉత్తర్వుల మేరకు సీఈఓ బాధితులను అప్పగించడానికి అసిస్టెంట్ రిజిస్టర్ ఆధ్వర్యంలో గురువారం టేక్మాల్ సొసైటీ పాలకవర్గం సమావేశం నిర్వహించింది సీఈఓ ఆదేశాల మేరకు సొసైటీ సీఈవో బాధ్యతలను కంప్యూటర్ ఆపరేటర్ కు అప్పగిస్తూ తీర్మానం చేశారు మరిన్ని తీర్మానాలను చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్ సత్యనారాయణ. పులి సత్యం పట్టు పడ్డారు ఉన్నతాధికారుల ఉత్తర్వులను పాటిస్తానంటు చైర్మన్ యశ్వంత్ రెడ్డి సమావేశం నుండి బయటకి వెళుతున్న క్రమంలో సదరు డైరెక్టర్ వ్యక్తిగత దూషణలు చేశాడు అంతటితో ఆగకుండా అతని అనుచరుడితో చైర్మన్ యశ్వంత్ రెడ్డి పై దాడికి పాల్పడ్డాడు రక్తస్రావం కావడంతో వెంటనే యశ్వంత్ రెడ్డి టేక్మాల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశాడు ఫిర్యాదు తీసుకున్న ఎస్సై రాజేష్ వైద్య పరీక్షల నిమిత్తం జోగిపేట ఆసుపత్రికి తరలించారు ఆందోల్ నియోజకవర్గం లో ఏ ఎలక్షన్లు జరిగిన ప్రశాంతంగా జరుపుకునే ప్రజలు ఈ



దాడితో ప్రజలు భయాందోళన కు గురవుతున్నారు ఇటువంటి రాజకీయాలు 70 సంవత్సరాలలో టేక్మాల్ మండలంలో ఎప్పుడు కూడా జరగని విధంగా ఈరోజు రాజకీయ దాడులు చూస్తుంటే రాను రాను టేక్మా ల్ మండలం ఏమవుతుందోనని ప్రజలు ఆవేదన చెందుతున్నారు

## జమ్మికుంట లో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు

చాకలి ఐలమ్మ స్పూర్తితో ముందుకు సాగాలి



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 26:** భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరులో పాల్గొన్న తెలంగాణ మహిళల వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించారు అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమికోసం ఒంటరిగా పోరాటం చేసి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్ణా పురం గ్రామంలో 1895 సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ సాయిలు కు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమ కారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. మహిళా శ్రీ చాకలి ఐలమ్మ స్పూర్తి తీసుకొని తన ఆశయాలను కోసాగిస్తామని అన్నారు

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ రజక సంఘం పట్టణ అధ్యక్షుడు వరంగంటి సదానందం బిజెపి పట్టణ జనరల్ సెక్రెటరీ పల్లపు రవి రజక సంఘం ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి రాము బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మోతే స్వామి తుడి రవిచంద్ర రెడ్డి కార్యదర్శి పూసల శ్రీనివాస్ ఎల్కాపెల్లి శ్రీనివాస్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాల వలన

## మిమ్మల్ని కలవలేక పోయా - కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 26:** కోరుట్ల లోని బిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో బిఆర్ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రజలు నన్ను నాలుగు సార్లు గెలిపించారని గుర్తు చేసుకుంటూ గత ఆరు నెలలుగా కొన్ని ఆరోగ్య సమస్యలతో ఉన్నాను అందుకే రాలేక పోయాను అని అన్నారు. ప్రస్తుత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చాలా ఉత్సాహంతో పని చేస్తున్నారని అదే విధంగా గత మాజీ బిఆర్ఎస్ నాయకులు తనకు అతి దగ్గరి నాయకులు పార్టీ నుండి వెళ్లిపోవడం కొంచెం బాధ కలిగించిందని ఈరోజు కోరుట్ల స్థానిక కౌన్సిలర్ సజ్జు బాయ్ రెండు నెలల లోపే మళ్లీ తిరిగి పార్టీలోకి రావడం శుభ సూచక మని అన్నారు పార్టీ మారి చాలామంది నాయకులు మదన పడుతున్నారు అలాంటి వారు పార్టీలోకి రావడానికి ఆలోచించే పనిలేదు నిర్భయంగా రావచ్చు మీ వెంట అనుక్షణం నేను ఉంటాను మీ క్షేమమే నా బాధ్యత అని అన్నారు మనమందరం కలిసి ప్రజల గురించి పని చేద్దామని అదే విధంగా తన వైఖరి మార్చుకొని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సంక్షేమం కోసం సంక్షేమ పథకాల కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దారిశెట్టి రాజేశం ఫహీమ్ సిర్ల సత్యం మురళి గిల్ల గంగాధర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించిన

## బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి సెప్టెంబరు 26:** తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి (సెప్టెంబర్ 26) సందర్భంగా కోరుట్ల పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయడమే ఐలమ్మ కు మనమర్పించే ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఎంఈఓ గా కేతిరి దామోదర్ రెడ్డి నియామకం





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 26:** మల్లాపూర్ మండల విద్యాధికారి(ఎంఈఓ)గా కేతిరి దామోదర్ రెడ్డి (రాఘవపేట-జడ్పీ హైస్కూల్ హెచ్ఎం) నియమిస్తూ విద్యా శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మల్లాపూర్ మండల విద్య వనరుల కేంద్రం(ఎంఆర్సీ)లో బుధవారం రోజున ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు నాయకులు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాద్యాయులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్

## కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 26:** అక్టోబర్ 4న జిల్లా కేంద్రంలో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతు నాయకులు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ తో పాటు ఎకరానికి 15000 రైతు భరోసా అలాగే వరికి క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ప్రకటించాలని కోరుతూ చేపడుతున్న కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణరెడ్డి రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి నోముల నరసింహా రెడ్డి ఎలిసె పాపన్న గడ్డం రాజిరెడ్డి బద్దం మహేందర్ బందెల మల్లయ్య సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొమ్ముల జీవన్ రెడ్డి గోపిడి శ్రీనివాస్ న్యావనంది లింబా రెడ్డి నల్ల నారాయణ మొరపు జలపతి బండి లింగస్వామి గడ్డం వెంకట్ రెడ్డి రైతు సంఘం ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## జీవో 25 వల్ల

## కనుమరుగు కానున్న ప్రాథమిక పాఠశాలలు




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 26 :** జమ్మికుంట మండలంలోని ఎమ్మార్సీ లో జమ్మికుంట ఇల్లందకుంట మండలాల్లో పనిచేస్తున్న ప్రైమరీ స్కూల్ టీచర్స్ సమావేశం ఏర్పాటు చేశారు . ఆర్థిక స్తోమత లేని కుటుంబాల పిల్లలు వస్తున్న పాఠశాలలో ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలి, అప్పుడే నాణ్యమైన విద్య అందుతుంది కావున జీవో 25 ను తక్షణమే రద్దు చేయాలి లేదా సవరించాలి ప్రతి ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ ఎం పోస్టును మంజూరు చేయాలి ఎస్ జి టీ లకు తక్షణమే ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగించాలి మొదలైన డిమాండ్ లతో గురువారం సమావేశం ఏర్పాటు చేసుకుని ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లబోతున్నామని తెలిపారు. సమావేశ ఆర్గనైజర్స్ గుడిమిల్ల బలరాం దెబ్బేట రవీందర్ ఎండి రజాక్ పాషా జె వీరస్వామి డి నాగరాజు కే శ్యామ్ ఏ శ్రీనివాస్ ఆర్.సరిత ఎం విజయ్ కుమార్ డి. సాంబయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జమ్మికుంట నూతన ఎంఈఓ కు ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 26:** జమ్మికుంట మండల నూతన విద్యాధికారి గా బాధ్యతలను చేపట్టిన మంతెన హేమలత ను ఎస్టియు జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రజాక్ పాషా ప్రధానకార్యదర్శి పురుషోత్తం మూర్తి జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్ జిల్లా నాయకులు శెట్టి రాజమౌళి దేవునూరి రఘు మండల అసోసియేట్ అధ్యక్షుడు మెడుదల నాగరాజు నాయకులు కుర్ర సమ్మయ్య లోకిని తిరుపతి శ్రీనివాస్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి పథకం
## లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేసిన బాపు రెడ్డి



**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి సెప్టెంబరు 26:** కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లలో భాగంగా మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పేపర్లను ఏఎంసీ డైరెక్టర్ బాపు రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి మల్లారెడ్డి ఇబ్రహీం వెంకటేష్ ముత్తారెడ్డి లక్ష్మీనారాయణ అంజన్న కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ఏజెన్సీలు కిరాణ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె అశోక్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 26:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు కిరాణ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సానిటరీ ఇన్ స్పెక్టర్ బాలె అశోక్ దుకాణాల్లో వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని ఆరువేల రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అవగాహన కల్పిస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని దుకాణదారులు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. షాపుల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేకపోతే భారీ జరిమానాలు విధించడంతో పాటు షాపులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు

## చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించిన బిజెపి కోరుట్ల పట్టణ శాఖ



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 26:** వీర వనిత చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం సుబ్బండ వర్గాల బానిస సంకెళ్ల విముక్తి కోసం తెలంగాణ గడ్డమీద జ్వలించిన నిప్పు కనిక తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత తెలంగాణ తెగువ కు చిరునామాగా నిలిచిన వీర వనిత మహిళాలోకానికి స్ఫూర్తి ప్రదాత ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కోరుట్ల బిజెపి పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఝాన్సీ రోడ్డు లో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆ వీర వనిత పోరాడిన వీర గాధను పలువురు పట్టణ నాయకులు కొనియాడారు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కౌన్సిలర్ పెండెం గణేష్ జిల్లా నాయకులు ఉరుమల్ల చరణ్ ఉపాధ్యక్షులు ఒల్లోజు నగేష్ ముల్క ఆంజనేయులు ఎర్ర రాజేందర్ బిజెవైఎం అధ్యక్షుడు కలాల సాయి చంద్ పోతుగంటి శ్రీనివాస్ శెట్టిపల్లి ఓం ప్రకాష్ తోట దుర్గాప్రసాద్ మర్రిపల్లి నవీన్ కంతం రమణ తునికి గంగాధర్ దేవదాస్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.

## నేటి తరం యువత
## చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోవాలి

ఇస్లావత్ తండా గ్రామ కార్యదర్శి సురేష్ రాజేందర్ ఇస్లావత్



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 26:** సాయుధ పోరాట కాలంలోనే హక్కుల సాధన కోసం పోరాడిన చాకలి ఐలమ్మ ను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ నూతన సెక్రెటరీ సురేష్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ ఐలమ్మ చిత్ర పటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక యువ నాయకుడు రాజేందర్ ఇస్లావత్ మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలొ నే తన హక్కుల సాధన కోసం చట్ట పరిధిలో న్యాయ వ్యవస్థలో పోరాడిన ప్రజాస్వామిక వాది చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో ఐలమ్మ పోరాట స్ఫూర్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం నేటి యువత ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకొవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మల్భూర్ ఇస్లావత్ జగన్ గణేష్ నరేందర్ శివ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్ఎస్ యు ఐ జెండా





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 26:** ఎన్ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున ఎన్ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ఢిల్లీలో జరుగుతున్న డి యు ఎస్ యు ( ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్) ఎలక్షన్స్ కొరకు దాదాపుగా పది రోజుల నుండి భారతదేశానికి రాజధాని అయిన ఢిల్లీ లో ఢిల్లీ యూనివర్సిటీ ఎలక్షన్ క్యాంపెయిన్ చేస్తూ ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్ ఎస్ యు ఐ జెండా ఎగురవేయడానికి తెలంగాణ రాష్ట్రం నుండీ కరీంనగర్ జిల్లా నుండి ఢిల్లీ యూనివర్సిటీలో చదువుతున్న తెలుగు విద్యార్థిని విద్యార్థులను కలిసి ఎన్ ఎస్ యు ఐ మేనిఫెస్టో గురించి వివరిస్తూ వాటి అంశాలైన అందరికీ అందుబాటులో విద్య విద్వేషపూరితమైన వాటిని రెచ్చగొట్టే విభజన శక్తుల నుండి క్యాంపస్ ని కాపాడడం స్త్రీలకు ఆరోగ్యం శ్రేయస్సును పెంపొందించడానికి ఒక సెమిస్టర్ కు పన్నెండు రోజుల ఋతు స్రావం సెలవును ప్రవేశపెట్టడం ఆడ మగ తారతమ్యం లేకుండా మెంటల్ హెల్త్ చెకప్ లు,ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు మరిన్ని స్కాలర్షిప్ అవకాశాలను అందించడం మరియు ఓబీసీ విద్యార్థులు వారి విద్యకు మద్దతుగా ఉండటం,అన్ని క్యాంపస్‌లకు షటిల్ బస్సు సేవలను అందుబాటులోకి తెచ్చి మెట్రో స్టేషన్‌లకు అందుబాటులో ఉండేలా చేయడం,హాస్టల్ కేటాయింపు ప్రక్రియ సమయంలో ఓబీసీ రిజర్వేషన్లు సమర్థించబడటం ద్వార న్యాయమైన హాస్టల్ కేటాయింపు చేయించడం, ఫిర్యాదుల పరిష్కారం కోసం సెల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడం ద్వారా హింస రహిత క్యాంపస్ నీ సృష్టించడం, విద్యార్థులకు ఉచిత మెట్రో పాస్ లు అందించి ఆర్థిక భారాన్ని తగ్గించడం విద్యార్థుల కోసం అన్ని క్యాంపస్ లలోని లైబ్రరీలకు ఎల్లవేళలా యాక్సెస్ ఉండేలా చూసుకోవడం ,విద్యార్థుల సౌకర్యార్థం రైల్వే రిజర్వేషన్ గణనలను ఏర్పాటు చేయడం, జాతీయ ప్లేస్ మెంట్ సెల్ ఏర్పాటు చేయడం ఉచితంగా వైఫై ని ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన అభ్యాసం మరియు పరిశోధనకు ఉపయోగ కోసం ప్రయత్నించడం,విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందించడానికి క్యాంపస్ మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయటం, మన తెలుగువారికి కావలసిన వంటకాలతో కూడిన మెస్ మరియు అన్ని రాష్ట్రాల వారికే కావాల్సిన తెలంగాణ భవన్ లాంటి భోజన వసతి కలిగిన మెస్ లను ఏర్పాటు చేయడం, మన ఢిల్లీ యూనివర్సిటీ కి సంబంధించిన ఫండ్స్ ని పారదర్శకంగా వాడుకోవడం గురించి న విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి దృష్టికి తెలియజేయడం,యువ ప్రతిభను,ఉత్సాహపూరితమైన పోటీల పోటీలు మరియు ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా చురుకైన భాగస్వామ్యాన్ని ప్రేరేపించడానికి ప్రతి సంవత్సరం నేషనల్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించడం వంటి వాటి గురించి ప్రతి ఒక్క విద్యార్థికి తెలియజేస్తూ ఎన్ ఎస్ యు ఐ నుండి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న రౌనల్ ఖాత్రి ఉపాధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న యశ్ నందల్ కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న మహిళ నమ్రత జెఫ్ మరియు సంయుక్త కార్యదర్శిగా పోటీ చేస్తున్న లోకేష్ చౌదరి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తద్వారా ఎన్ ఎస్ యు ఐ జెండా ని ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎగురవేయాలని కోరుకుంటున్నానని మాట్లాడడం జరిగింది

ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ ఎన్ఎస్యుఐ నాయకులు సమీర్ ఫహద్ రాజేష్ అరవింద్ అవినాష్ అజయ్ అశోక్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ హైస్కూల్ 1977-78వ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 26:** యాదాద్రి జిల్లా వలిగొండ పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్లో 1977-78 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎమ్మెల్యే రిక్రియేషన్ క్లబ్ జూబ్లీహిల్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా బంధారపు లింగ స్వామి ముఖ్య అతిథిగా కే రవీందర్ రెడ్డి అతిథిగా విశ్రాంత పిఈటి చంద్రమౌళి పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు దాదాపు 45 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం తో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మీయ మిత్రులు మాట్లాడుతూ.. 45 సంవత్సరాల తరువాత తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించే లా చేయడం ప్రతి మిత్రుడు ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రులను శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించి మెమోంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ లు డాక్టర్ పి. బాలశౌరి కె నాగిరెడ్డి విశిష్ట అతిథులుగా దంతూరి సత్తయ్య గౌడ్ పోలు నాగయ్య గౌడ్ వి శ్రీధర్ రావు వి రవీందర్ ఎం.యాదయ్య భాను ప్రకాష్ రెడ్డి బి.బిక్షపతి బి శ్రీరంగం డా ఎన్.శంకర్ డా రాజ మల్లేశం,ఎం డి.అబ్దుల్ సమద్ ఎం డి ఇస్మాయిల్ ఎస్ డి. బక్షేల్లి ఎన్ మారయ్య లక్ష్మీబాయి అరుణ శోభ రాణి పద్మ, మొదలగు వారి తోపాటు ఈ కార్యక్రమంలో 43 మంది హాజరై తమ సుఖ దుఃఖాలను పాలు పంచుకున్నారు.

# అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇళ్ల స్థలాలు





### టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్
### - ఘట్ కేసర్ లో దరఖాస్తుల స్వీకరణ

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 26:** అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గడ్డ మీది బాల్ రాజ్ తెలిపారు. గురువారం అన్నోజీగూడ లోని ఎస్ బిఆర్ గార్డెన్ లో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు వెల్లంకి జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఘట్ కేసర్ మేడిపల్లి జర్నలిస్టుల సమావేశంలో బాల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకార ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉన్నందున అవకాశం ఉన్నంత మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు లభించేలా తాము పాటు పడతామని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురు చేస్తున్న ఇళ్ల పట్టాల విషయమై తమ కలలు సాకారం అయ్యే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఇళ్ల పట్టాలతో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై చర్చించడానికి గాను త్వరలో ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ యూనియన్ లకు అతీతంగా అర్హులైన ప్రతి జర్నలిస్టు ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇళ్ల పట్టాల కోసం తాము సేకరించిన దరఖాస్తులను ప్రెస్ అకాడమీ చైర్మన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని వారు తెలిపారు. గురువారం దరఖాస్తులు చేయలేని వారు ఈనెల 27 వ తేదీ నాటికి తమ దరఖాస్తు ఫారాలను అన్ని వివరాలతో తమ ప్రాంతాల్లోని జిల్లా కార్యవర్గ సభ్యులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల కోసం యూనియన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారు ఒకవేళ ఏదైనా జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా ఉంటే వాటిని రద్దు చేసుకోవడం మంచిదని వారు సూచించారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శులు వి.గోవింద రాజ్ డి.రాజురెడ్డి ఘట్ కేసర్ మేడిపల్లి ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు కె.నర్సింహ్మా కె.ఎల్లయ్య నర్సింహ్మారెడ్డి ప్రధాన కార్యదర్శులు రెండు మండలాల విలేకరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో సీబీఐకి నో ఎంట్రీ

మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చుట్టూ ఉచ్చుబిగుస్తోంది. ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన ఈ కేసులో సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటక భూభాగంలో సీబీఐ దర్యాప్తునకు సాధారణ సమ్మతిని సీఎం సిద్ధ రామయ్య ప్రభుత్వం ఉపసంహరించుకుంది. పక్షపాతంగా వ్యవహరిస్తున్న సీబీఐకి అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. రాష్ట్రంలో సీబీఐ విచారణకు బహిరంగ సమ్మతిని ఉపసంహరించుకుంటున్నామని, ఈ దర్యాప్తు సంస్థను దుర్వినియోగం చేస్తుండడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు హెచ్‌కే పాటిల్ పేర్కొన్నారు. వారు (కేంద్ర ప్రభుత్వ పెద్ద) పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. 'ముడా' కారణంగా ఈ నిర్ణయం తీసుకోలేదని పాటిల్ చెప్పారు.

" మేము సీబీఐకి సూచించిన కేసుల్లో ఛార్జిషీట్లు దాఖలు చేయలేదు. చాలా కేసులను పెండింగ్‌లో ఉంచారు. మేము పంపిన కేసులను దర్యాప్తు చేసేందుకు నిరాకరించారు. అలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. తప్పుడు మార్గంలో వెళ్లకుండా సీబీఐ నియంత్రించే చర్య ఇది" అని పాటిల్ పేర్కొన్నారు. కాగా సీబీఐకి బహిరంగ సమ్మతిని రద్దు చేసిన రాష్ట్రాల జాబితాలో తాజాగా కర్ణాటక చేరింది. అంతకంటే ముందు పశ్చిమ బెంగాల్, డీఎంకే అధికారంలో ఉన్న తమిళనాడు, వామపక్షాల పార్టీల పాలనలో ఉన్న కేరళ కూడా తమ రాష్ట్రాల్లో సీబీఐ దర్యాప్తునకు బహిరంగ అనుమతిని రద్దు చేశాయి. దీంతో రాష్ట్ర పరిధిలో సీబీఐ ఏదైనా కేసుపై దర్యాప్తు జరపాలంటే రాష్ట్ర ప్రభుత్వాల లిఖితపూర్వక అనుమతిని పొందాల్సి ఉంటుంది.




**ముడా కేసుకు సంబంధం లేదన్న కాంగ్రెస్**

ముడా (మైసూరు నగరాభివృద్ధి సంస్థ) స్కాం నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటకలో కేసులు విచారించేందుకు సీబీఐకి సిద్ధరామయ్య ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. ముడా కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సీబీఐకి కాంగ్రెస్ సర్కారు డోర్లు మూసేయడం చర్చనీయాంశంగా మారింది. తమ పార్టీ నాయకులను బీజేపీ లక్ష్యంగా చేసుకుందని న్యాయ శాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ అన్నారు. సీఎం సిద్ధరామయ్య ఎదుర్కొంటున్న ముడా కుంభకోణం ఆరోపణలకు, సీబీఐని రాష్ట్రంలోకి రాకుండా నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర విచారణ సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. పక్షపాతంతో వ్యవహరిస్తున్నందు వల్లే తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము సీబీఐకి సూచించిన పలు కేసులలో ఛార్జిషీట్ దాఖలు చేయలేదని, చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

## పార్క్ చేసిన కారులో.. శవమై కనిపించిన ఐదుగురు కుటుంబ సభ్యులు



**చెన్నై:** ఒక కుటుంబానికి చెందిన ఐదుగురు పార్క్ చేసిన కారులో శవమై కనిపించారు. రెండు రోజులుగా రోడ్డు పక్కగా కారు నిలిచి ఉండటాన్ని స్థానికులు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఐదుగురు కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. తమిళనాడులోని పుదుకొట్టై జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పుదుకొట్టై–మధురై హైవేలోని నామనసముద్రంలో సెప్టెంబర్ 24 నుంచి ఒక కారు నిలిచి ఉంది. బుధవారం ఉదయం గమనించిన స్థానికులు ఆ కారు పట్ల అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడకు చేరుకున్నారు. కారును పరిశీలించగా ఒక కుటుంబానికి చెందిన ఐదుగురు సీట్లలో మరణించి ఉన్నారు. కాగా, సేలంలో నివసించే 50 వేళ్ల వ్యాపారవేత్త మణికందన్, భార్య నిత్య, తల్లి సరోజ, పిల్లలైన 17 ఏళ్ల కుమారుడు, 15 ఏళ్ల కుమార్తెగా మృతులను గుర్తించారు. వారు విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక సూసైడ్ నోట్‌ను కూడా ఆ కారులో గుర్తించారు. మరోవైపు మెటల్ వ్యాపారం చేసే మణికందన్ అప్పుల్లో కూరుకుపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. వడ్డీ వ్యాపారుల నుంచి ఒత్తిడి నేపథ్యంలో ఆ కుటుంబం కారులో ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని అనుమానిస్తున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మొహాలీ ఆస్పత్రిలో చేరిన పంజాబ్ సీఎం భగవంత్ మాన్



**చండీఘడ్:** పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను మొహాలీలోని ఫోర్టిస్ ఆస్పత్రిలో చేర్పించారు. బుధవారం అర్ధరాత్రి ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించినట్లు సమాచారం. మూడు సార్లు ఆయన స్పృహ కోల్పోయిన నీరసించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయనకు మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంతకీ ఆయన ఎటువంటి అనారోగ్యంతో బాదపడుతున్నారో ఇంకా స్పష్టంగా తెలియదు. ప్రస్తుతం సీఎం ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు. ఫోర్టస్ ఆస్పత్రి మాత్రం సీఎం ఆరోగ్య పరిస్థితిపై ఇంకా ప్రకటన చేయలేదు. కొన్ని రోజుల క్రితం లో బీపీ ఉన్నట్లు సీఎం మాన్ ఫిర్యాదు చేశారు. ఆయన హుటాహుటిన ఢిల్లీ నుంచి మొహాలీకి చేరుకున్నారు.

## అన్నా సెబాస్టియన్ తల్లిదండ్రులను పరామర్శించిన ఎంపీ శశిథరూర్



**న్యూఢిల్లీ :** తీవ్ర పని ఒత్తిడితో పుణేలోని యర్నెస్ట్ అండ్ యంగ్‌లో చార్టెడ్ అకౌటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న 26 ఏళ్ల అన్నా సెబాస్టియన్ మృతి చెందిన నేపథ్యంలో ఆమె కుటుం బాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ పరామర్శించారు. పని ప్రాంతంలో జవాబుదారీతనం, కొత్త చట్టాలు, నిబంధనల గురించి వారితో చర్చించినట్లు తెలిపారు. అలాగే తక్కువ సిబ్బంది ఉన్న సంస్థలు, మధ్య స్థాయి నిర్వాహకులకు మెరుగైన శిక్షణ ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. వారిని కలిసిన ఫొటోలను ఈ సందర్భంగా ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ చేశారు. పుణేలోని యర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థలో కేరళకు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ సెబాస్టియన్ విధులు నిర్వహిస్తుంది. ఆమె సంస్థలో చేరిన నాలుగు నేలల కాలంలో ఒక్క రోజు కూడా ఆమెకు సెలవు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో అధిక పని ఒత్తిడి కారణంగా హార్ట్ అటాక్‌తో అన్నా సెబాస్టియన్ మరణించింది. ఇదే విషయాన్ని యర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ ఇండియా చైర్మన్ రాజీవ్ మిమాణికి మృతురాలు తల్లి అన్నా అగస్టిన్ లేఖ ద్వారా తెలియజేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో ఎంపీ శశిథరూర్ స్పందించారు. అనంతరం అన్నా సెబాస్టియన్ తండ్రి సెబీ జోసెఫ్‌తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా అన్నా సెబాస్టియన్ మృతిపై ఎంపీ శశిథరూర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ శశిథరూర్‌కు సెబీ జోసఫ్ పలు కీలక సూచనలు చేశారు. ఆ సూచనలు ఏమంటే.. అన్ని పని ప్రదేశాల్లో పని గంటలకు ఓ నిర్ణీత క్యాలెండర్ విధానం ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో అన్ని పని ప్రదేశాల్లో రోజుకు 8 గంటలు పని చేసేలా ఓ నియమం తప్పకుండా ఉండాలని చెప్పారు. అలా వారానికి ఐదు రోజులు మాత్రమే పని దినాలు ఉండాలన్నారని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో మానవ హక్కుల సంస్థల జోక్యం తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే అంశాలన్నీ పార్లమెంట్ సమావేశాల ఆరంభంలోనే తాను చర్చిస్తానని ఈ సందర్భంగా సెబీ జోసఫ్‌కు శశిథరూర్ హామీ ఇచ్చిన విషయం విధితమే.

## ఆత్మహత్య చేసుకున్న మహాలక్ష్మి నిందితుడు

**బెంగళూరు :** బెంగళూరు వయాలీ కావల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో దారుణ హత్యకు గురైన నేపాలీ మహిళ మహాలక్ష్మి కేసులో నిందితుడుగా అనుమానిస్తున్న వ్యక్తి ఆత్మహత్యకి పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఈ కేసులో మూడో వ్యక్తి కోసం గాలిస్తున్న పోలీసులకు నిందితుడు ఒడిషాలో చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్లు సమాచారం అందింది. బెంగళూరులోని ఓ అపార్ట్‌మెంట్‌లో దారుణ హత్యకు గురైన మహాలక్ష్మి కేసులో ప్రధాన నిందితుడుగా పోలీసులు అనుమానిస్తున్న వ్యక్తి పేరు ముక్తి రంజన్ రాయ్. ఇతడి కోసం వెస్ట్ బెంగాల్, ఒడిశా సహా ఈశాన్య రాష్ట్రాల్లో గత కొద్ది రోజులుగా పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలో అతడు ఒడిశాలోని భద్రక్ జిల్లాలో ఓ చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. నేపాలీ వివాహిత మహాలక్ష్మితో సన్నిహితంగా ఉన్న వారిలో ఇతడ్నే మొదటి నుంచి పోలీసులు నిందితుడిగా అనుమానిస్తున్నారు. ముక్తి రంజన్ సడోమా సూకిస్టిక్ అనే వ్యాధితో రగిలి పోయేవాడని పోలీసుల విచారణలో తేలింది. 2019లో మహాలక్ష్మి భర్త హేమంత్ దాస్‌తో కలిసి బతుకుదెరువు కోసం బెంగళూరు వచ్చింది. హేమంత్‌దాస్ ఓ సెల్‌ఫోన్ షాప్‌లో పనికి కుదరగా, మహాలక్ష్మి ఓ మాల్‌లో పనిచేస్తూ ఉండేది. వీరికి ఒక బిడ్డ కూడా పుట్టింది. 2023 వరకు కలిసి ఉన్న వీళ్లు, మహాలక్ష్మి ఉత్తరాఖండ్‌కు చెందిన హెయిర్ డ్రస్సెర్ అష్రాఫ్‌తో సన్నిహితంగా మెలగడంతో హేమంత్ దూరం అయ్యాడు. బిడ్డను ఆర్నెళ్ల క్రితం భర్త దగ్గరే వదిలి మహాలక్ష్మి ఒంటరిగా ఉంటోంది. కొద్ది రోజుల క్రితం మహాలక్ష్మి నివసించే నేలమంగల్ ఫ్లాట్ గదిలో నుంచి దుర్వాసన వస్తుండడంతో పోలీసులు వచ్చి గది తలుపులు తెరవగా హత్యోదంతం వెలుగు చూసింది. ప్రధాన నిందితుడు ముక్తిరంజన్ రాయ్ మహాలక్ష్మిని చంపిన తర్వాత ఆమెను 40 భాగాలుగా నరికి ఫ్రిడ్జ్‌లో ఉంచి పారిపోయాడు. మహాలక్ష్మిని హత్యచేసింది తానేనని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. పోలీసులు సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతని డైరీలో డెత్ నోట్ రాసి ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 3న మహాలక్ష్మి ఇంటికి వెళ్లి, ఆమెను హత్య చేసినట్లు నిందితుడు తన డైరీలో రాశాడు. అందులో ఏముందంటే..'ఆమె ప్రవర్తనతో నేను చాలా విసిగిపోయాను. ఇదే విషయమై ఆమెతో గొడవపడగా, మహాలక్ష్మి నాపై దాడి చేసింది. దీంతో కోపోద్రిక్తుడైన నేను క్షణికావేశంలో ఆమెను హత్య చేశాను. ఆమెను చంపిన తర్వాత, నేను ఆమె శరీరాన్ని 59 ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో ఉంచాను. ఆమె ప్రవర్తనతో విసిగిపోయే ఈ పని చేశాను' అని డైరీలో పేర్కొన్నాడు. హంతకుడు ముక్తిరంజన్ రాయ్ నివాసంలో సూసైడ్ నోటు దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఒడిశాలోని భద్రక్ జిల్లాలోని ఓ గ్రామంలో చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. ముక్తిరంజన్ బుధవారం పాండి గ్రామానికి వచ్చి తన ఇంట్లో కొంత సమయం ఉండి, ఆ తర్వాత ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయలుదేరిన అతడు గ్రామంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి సంచలనం సృష్టించిన ఈ హత్య ఘటన తర్వాత ముక్తిరంజన్ అదృశ్యమయ్యాడు. అతడి కోసం కర్ణాటక పోలీసులు నాలుగు బృందాలను ఒడిశాకు పంపారు. అయితే అతడు సెప్టెంబర్ 1 నుంచే మాల్‌కు రావడం మానేశాడు. మహాలక్ష్మి కూడా సెప్టెంబర్ 1 తర్వాత అదృశ్యమైంది. దీంతో ఆమెను సెప్టెంబర్ 2 లేదా సెప్టెంబర్ 3న మహాలక్ష్మిని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండు రోజులుగా మహాలక్ష్మి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో ఇరుగుపొరుగు గమనించి బంధువులకు సమాచారం ఇవ్వడంతో గత శనివారం ఈ హతోదంతం వెలుగులోకి వచ్చింది. మహాలక్ష్మి తల్లి, సోదరి శనివారం ఆమె ఇంటికి వచ్చి చూడగా భయానక దృశ్యం వారికి కనిపించింది. మహాలక్ష్మిని హత్య చేసి, ఆమె మృతదేహాన్ని ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో ఉంచినట్లు పోలీసులు తెలిపారు.

## రేపు జరగబోయే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబరు 26:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28 న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మహాదేవ్ పూర్ మండల పారా లీగల్ వాలంటీర్ చీర్లవంచ రజని తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టులో రాజీ పడదలచిన కేసులు సివిల్ క్రిమినల్ కేసులు ఎక్స్ చేంజ్ భార్యాభర్తల కేసులు యాక్సిడెంట్ కేసులు లోక్ – అదాలత్ ద్వారా కాలయాపన జరగకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని రణం కంటే రాజీ నయం అన్నారు.ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని కేసులలో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. కేసుల ద్వారా మీ విలువైన సమయాన్ని డబ్బును వృధా చేయకుండా వృద్ధిలోకి రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ డీ. టి కృష్ణ పి ఎల్ వీలు సందీప్ లక్ష్మీనారాయణ వెంకటేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబు తో మొరపెట్టుకున్నా ఎండి షాకిర్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి సెప్టెంబరు 26 :** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి షాకీర్ రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను మర్యాదగా పూర్వకంగా కలిసి పట్టణంలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు అనంతరం ఎండి షాకీర్ మాట్లాడుతూ మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవాలు చేయడానికి గైనకాలజిస్టు ఎండి ఎంఎస్ జనరల్ సర్జన్ పోస్టులను భర్తీ చేయాలని మరియు మున్సిపల్ సానిటేషన్ పోస్టులు కూడా భర్తీ చేయాలని అలాగే మెట్ పల్లి పట్టణంలో పలు ఏరియాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని పోలీస్ స్టేషన్ లో సిబ్బంది బదిలీపై వెళ్లారని మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది కొరత ఉందని దాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వ హాస్పిటల్ మున్సిపల్ పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది సమస్యలు తీర్చాలని వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని షాకీర్ అన్నారు.

## రజక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి సెప్టెంబరు 26:** మెట్ పల్లి పట్టణ ఐదు రజక సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని మెట్ పల్లి పాత బస్టాండ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట వీర వనిత అని ఆమె చేసిన త్యాగం ఉద్యమకారులకు మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఐదు రజక సంఘాల అధ్యక్షులు వన్నెల శశి కలికోట వేణు పిప్పెర రాజ్ కుమార్ వన్నెల సాయిలు దొడ్డి పట్ల శ్రీనివాస్ రజక పట్టణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్ సర్టిఫికెట్లను అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 26:** మెట్ పల్లి పట్టణంలోని 2వ వార్డులో గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ యామ రాజయ్య తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు అందజేశారు. జువ్వాడి కృష్ణా రావు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ లను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీల అమలులో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందజేయడం జరుగుతుందని అన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com